


# ఎరుపెక్కిన వెన్నెల

— భావన

"వెనక్కెళ్దామండీ భయంగా వుంది" వసుంధర చేతిని గట్టిగా పట్టుకుని అంది వెన్నెల. "ఛ, భయం దేనికి" మనం ఈ దారిలో నడవ డానికి భయపడితే నిత్యం యుద్ధం చేసే కామేడ్స్ ఎలా ఈ ప్రాంతాల్లో జీవిస్తుంటారో ఆలోచించు" అన్నది వసుంధర సమాధానంగా.

"ఏం కామ్రేడ్సో! అయినా ఇలా కొండల్లో, అడవుల్లో దాక్కొని ఉద్యమాలు చేయడమేంటో, ఎందుకోసమో' నీరసంగా అడుగులు వేస్తూ అంది వెన్నెల. 'మాట్లాడకుండా పద' గంభీరంగా అడుగులు వేయసాగింది వసుంధర. అది పలాస అడవుల లోనికి వెళ్ళే దారిలో చివరనున్న కుగ్రామానికి వున్న ఇరుకైన దారి. ఆ దారిలో నడుస్తున్నారు, ఆ ఇద్దరమ్మా యిలు.

"మొగిలిపురం ఒక కిలోమీటర్" అని రాసి వున్న రాయి చూసి "ఉహ్హ్" మంటూ వంగి మోకాళ్ళు పట్టుకుని దారి ప్రక్కనే వున్న మర్రి చెట్టు క్రింద కూలబడింది వెన్నెల. సూటిగా వెన్నెలనే చూస్తూ వెన్నెల ప్రక్కనే బాసింపట్టు వేసుక్కూర్చుని కుడి మోచేతిని మోకాలి మీద ఆనించి అరచేతిని చెంపకు చేర్చి నెమ్మదిగా మాట్లాడింది వసుంధర "సెకండ్ షో సినిమా చూసి మధ్యలో లేచి ఆరు కిలోమీటర్లు నడిచి లాడ్జింగ్‌కు వెళ్ళగా లేంది, ఇలా అన్నలను వెతుక్కుంటూ రావడం కష్టంగా వుందా !"

చప్పున తల వంచుకుంది వెన్నెల. జల జల మంటూ కన్నీటి వర్షం కురిసింది. అరచేతుల్లో ముఖందాచుకుని వెక్కి, వెక్కి ఏడవ సాగింది. నిజానికి వెన్నెల చదువులో చాలా చురుకైనది. సెవెంత్ స్టాండర్డ్ నుంచి క్విజ్ కాంపిటీషన్సులో కాని, చదువులో కాని ఎపుడూ ఫస్ట్ ర్యాంకు వెన్నెల చేజారిపోలేదు. ఒకసారి ఎగ్జిబిషన్‌లో రాష్ట్రపతి చేతి మీదుగా బహుమతి నందుకున్నది. అంతటి ప్రతిభా వంతురాలయిన వెన్నెల మరో రెండు నెలల్లో చదువుకు స్వస్తి చెప్పి, డాక్టర్ కావాలనుకున్న ఆశను గంగలో తొక్కి, పెళ్ళి చేసుకుని తన

ఆశయాల పీక నొక్కబోతుంది.

వసుంధర, వెన్నెల కేసి జాలిగా చూసింది. చిన్నగా రోధిస్తూ వుండటం వల్ల వెన్నెల భుజాలు ఎగిరెగిరిపడుతున్నాయి. తల రెండు మోకాళ్ళ మధ్య కుంచించుకు పోయి వుంది. కవయిత్రి అయిన వసుంధర ఆ దృశ్యాన్ని అద్భుతంగా చూసింది. ప్రతిభా ప్రభాకరుడు తన వెలుగును క్రమంగా కోల్పోతూ రెండు చీకటి కొండల నడుమకు జారిపోతు న్నట్లుగా ఆదృశ్యాన్ని వెన్నెల ప్రస్తుత పరిస్థితికి సమన్వయించి చూపింది వసుంధర.

ఆమాట ఎందుకన్నానా అని బాధ పడుతూ చెప్పింది వసుంధర. "సారీ దేనికి వసుంధర గారూ! తెలిసి, తెలిసీ జీవితం నాశనం చేసుకునే నాలాంటి వారికి ఇలా జరగాల్సిందే. నాలాగా మరెందరో తయారు కాకుండా మీరు సూచిస్తున్న పరిష్కార మార్గం సరైనదే" స్థిరంగా అన్నది వెన్నెల.

మెచ్చుకోలుగా చూసింది వసుంధర. పద, నడుద్దాం అంటూ లేచి నిలబడి వెన్నెలకి చేయందించింది.

ఇద్దరూ మౌనంగా నడవసాగారు. గంభీరంగా అడుగులు వేస్తున్న వసుంధరకు వారంరోజుల క్రితం వెన్నెల తన దగ్గరి కొచ్చి తన బాధను వివరించిన వైనం గుర్తుకొచ్చింది.

★ ★ ★

తలుపు మీద టక్, టక్ మంటూ ఎవరో వేళ్ళతో కొడుతున్న శబ్దం రావడంతో కుర్చీలోనుండి లేచి వెళ్ళి తలుపు తీసింది వసుంధర. ఎదురుగా పదహారు, పదిహేడు సంవత్సరాల వయస్సున్న అందమైన అమ్మాయి, నిలబడి వుంది. "నాపేరు వెన్నెల. వసుంధర అంటే మీరేనా?" పరిచయం చేసుకుని అడిగింది ఆ అమ్మాయి. "అవును. నేనే" అంటూ లోపలికి రమ్మన్నట్లుగా పక్కకి తొలగి, ఆ అమ్మాయి లోపలికి రాగానే తిరిగి తలుపు వేసి బోల్టు పెట్టింది వసుంధర.

ఆ గదిలో టేబిల్‌కు రెండు వైపులా రెండు కుర్చీలు, టేబిల్‌పై కొన్ని పుస్తకాలు, కాప్ తీసి వున్న రేనాల్డ్స్ పెన్ను, తెల్లకాగితాలు కొన్ని, వివిధ వార, మాసపత్రికలు వున్నాయి. ఒక బెడ్ షీట్‌గా సర్ది వుంది. చేయి చాపింది, వసుంధర, కూర్చోమన్నట్లుగా వెన్నెలకేసి చూస్తూ.

"ఆఁ! చెప్పు! ఎవరు నీవు, ఏం కావాలి?' అడిగింది, వసుంధర, "నాపేరు వెన్నెల" మళ్ళీ తన పేరు చెప్పి కొనసాగించింది ఆ అమ్మాయి. "నేను .. కాలేజీలో ఇంటర్ మీడియట్ ఫస్టియర్ చదువుతున్నాను. మీరు మా కాలేజీ యాజమాన్యం మీద వచ్చిన కొన్ని వార్తలు విని వుంటారనుకుంటాను?" ప్రశ్నార్థ కంగా చూసింది వెన్నెల. తాను చెప్పదలచుకున్న విషయాన్ని చెప్పడానికి వెన్నెల బాగా ప్రిపేరయి వచ్చినట్లుగా అన్పించింది వసుంధరకి.

విన్నానన్నట్లుగా తలాడించింది వసుంధర. "వారి వికృత చేష్టలను భరిస్తోన్న మరో అభాగ్యురాలిని నేను" ఏడుపు తన్నుకు రాగా చెప్పడం ఆపేసింది వెన్నెల. ఓదార్చ లేదు వసుంధర. సాలోచనగా చూసింది.

"ముందు ఈ విషయం చెప్పు. నువ్వు నీ సమస్యని నాకు ఎందుకు చెప్పాలను కుంటున్నావు" సూటిగా ప్రశ్నించింది వసుంధర. సముదాయించుకొని చెప్పింది వెన్నెల "యూనివర్సిటీలో లక్ష్మీబాయి, వనిత మేడమ్స్ ఏర్పాటు చేసి నడుపుతున్న "వనితాభ్యుదయ సంస్థ"లో మీరు విద్యార్థినుల తరపున సభ్యులుగా వుంటూ ఆ సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమానికి విస్తృతంగా ప్రచారం కల్పి స్తుంటారు కదా ! అందుకని మీరే నా సమస్య కేదైనా పరిష్కార మార్గం సూచించ గలరేమోనని వచ్చాను"

"వెరీ గుడ్! సాయంత్రం ఐదు గంటలకు పబ్లిక్ గార్డెన్‌లో ప్రవేశ ద్వారం దాటాక కుడివేపున మూడవ అశోక చెట్టు దగ్గర వుండు. నేను వచ్చి కలుస్తాను. అక్కడ మాట్లాడు కుందాం" అంటూ లేచి నిలబడింది వసుంధర. "అలాగే" నన్నట్లు తలాడించి రెండు చేతులు జోడించి నమస్కరించి, డోర్ తీసుకొని వెళ్ళింది వెన్నెల.

★ ★ ★

చెప్పిన ప్రదేశం దగ్గర ఒద్దికగా నిల బడిన వెన్నెల వద్ద కెళ్ళి "వెళదాం, పద" అని వెన్నెల ఎడమ చేతి వేళ్ళలో కుడి చేతి వేళ్ళుంచి పట్టుకుని నడవసాగింది వసుంధర. పబ్లిక్ గార్డెనే అయినా ఎవరూ కూర్చోవడానికి ఇష్టపడని ఒక మూల ప్రదేశానికి వెన్నెలను తీసుకెళ్ళింది వసుంధర. క్రింద పచ్చని పచ్చిక. సూర్యాస్త మయం మరి కొద్ది సేపట్లో కాబో తున్నట్లుగా ఆకాశం ఎర్ర బారింది. క్రింద కూర్చుంది వెన్నెల. చుట్టూ చూసి తనూ పక్కనే కూర్చుంది వసుంధర.

"సెన్సార్ కట్లు లేకుండా, సిగ్గు పడ కుండా విషయమొత్తం వివరంగా చెప్పు" నిశితంగా చూస్తూ అంది వసుంధర. చెప్ప సాగింది వెన్నెల.

"మాది ఈ పట్టణానికి ప్రక్కనే ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిట పల్లి గ్రామం. ఎస్.ఎస్.సి ఫస్ట్ క్లాసులో పాసయిన నేను ఇక్కడ ... కాలేజీలో ఎం.పి.సి. గ్రూప్‌తో ఇంటర్ మీడియట్‌లో జాయిన్ అయ్యాను. నాతో పాటు మా వూరి అమ్మాయిలు మొత్తం పది మందిమి ఆ కాలేజీలోనే. బస్ పాస్ తీసుకున్నాం. రోజు ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు



వరకు కాలేజీ అవర్స్. మధ్యలో వన్ టు టు థర్టీ లంచ్ అవర్. స్లిప్ టెస్టులు వున్న రోజు కాలేజీ నుండి బయట పడే సరికి రాత్రి ఏడుగంటలయ్యేది.

మా కాలేజీ ప్రిన్సిపాల్ పేరు శేషానందం. కరస్పాండెంట్ పేరు భుజంగరావు. సెకండియర్ చదువుతున్న రాగిణి, సెక్స్ పుస్తకాలు తెచ్చి మేం వద్దంటున్నా వినకుండా, చదవమంటూ మా కంట గట్టేది. మొదట్లో మొహమాటపడ్డా, క్రమంగా వాటిని చదువుతూ ఫిగర్స్ వుండే సెక్స్ బుక్స్‌ని రాత్రి పూట లాంగ్ నోట్ బుక్స్ మధ్య పెట్టుకుని చూసే నీచ స్థాయికి దిగజారాము.

మేం లంచ్ చేసాక, ఇంక గంట టైముంటుంది, ఈవినింగ్ క్లాసులు ప్రారంభం కావడానికి, మాకు లైబ్రరీ రూమ్ ఒకటున్నది. అందులోకెళ్ళి దిన, వార పత్రికలను ఆ సమయంలో చదివేవాళ్ళం. ఆ సమయంలోనే ప్రిన్సిపాల్ శేషానందం ఆ గదిలోకి రోజూ వచ్చేవాడు. ఇంత జరిగాక వాడి గురించి ఇలా వర్ణించి చెప్పడం బాగుండదు. కానీ నేను వాడి వలలో చిక్కుకోవడానికి వాడి అందం కూడా ఒక కారణం కనుక చెపుతున్నాను. శేషానందం మంచి అందగాడు.

వచ్చి నా పక్కనే కూర్చుని పేపర్ చదివేవాడు. అదో మత్తైన సెంటు వాసన అతడి నుండి వచ్చేది. మధ్య వయస్సు వాడైనా కూడ అతడి చతురత కలిగిన మాటల వల్ల క్రమంగా నేనతని మీద ఆకర్షణ పెంచుకున్నాను. అతడు లైబ్రరీ రూమ్‌కి రాని రోజు ఏదో ఒక వంకతో నేను మా స్నేహితురాండ్రను వదిలి ప్రిన్సిపాల్ రూమ్‌కి వెళ్ళేదాన్ని. స్టాప్ రావడానికి గంట టైముండేది. ప్రిన్సిపాల్ రూమ్ మధ్యలో గోడలాగా ఇనుప బీరువాలుంటాయి. ఆ బీరువాల వెనుక ఎన్నో సార్లు నేనతని వశమైనాను.

ఒక రోజు నేను శేషానందం రూమ్‌లో కెళుతుండగా రాగిణి అతడి దగ్గర్నించి ఏవో పుస్తకాలు తీసుకుంటూ కన్పించింది. నాకా క్షణం రాగిణి మీద ఎందుకో అనుమానం కలిగింది. చెప్పలేనంత భయం వేసింది.

కాలేజీ వదిలాక తిరిగి వచ్చేటపుడు నిజం చెప్పమని రాగిణిని నిలదీసాను. ఏడుపు గొంతుతో భరించలేని, నమ్మశక్యం కాని విషయాన్ని చెప్పింది రాగిణి. "తాను కూడా ఫస్టియర్‌లో వుండగా తనను ప్రిన్సిపాల్ శేషానందం, కరస్పాండెంట్ భుజంగరావులు వాడుకున్నారట. అపుడు తనకి సీనియర్ స్టూడెంటయిన కిరణ్మయి హాస్టల్ రూమ్‌లో ఉరి వేసుకుని చనిపోయిందట. అయితే అపుడు పౌరహక్కుల సంఘం వాళ్ళు, మహిళా సంఘాల వాళ్ళు కిరణ్మయి ఆత్మహత్య చేసుకోలేదని, శేషానందం, భుజంగరావులే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆందోళన చేశారట. అయితే తగిన సాక్ష్యాధారాలు లేకపోవడం వలన చట్టం వారిని శిక్షించలేక పోయిందట.

అపుడు కిరణ్మయే తనకు సెక్స్ పుస్తకాలు ఇచ్చేదట. నాలాగే తను కూడా శేషానందానికి ఆకర్షితురాలైనదట. తనకి పెళ్ళి సంబంధం కుదిరిందని, 50 వేలు కట్నం అడిగారని అయితే తన తల్లిదండ్రులు అంత స్థితి మంతులు కాకపోవడం వలన శేషానందాన్ని పదివేలు అడిగిందట. శేషానందం పదివేలు ఇస్తానని ఒప్పుకున్నాట్ట. కాని ప్రతిగా నన్ను క్రమంగా అతని వశమయ్యేట్లుగా ప్రోత్సహించమని చెప్పాట్ట.

అప్పటి నుండి వాడు సెక్స్ పుస్తకాలు రాగిణి కిస్తే తను తెచ్చినాకిచ్చిందట. అలాగా క్రమంగా నేను వాడి పాలబడ్డానట" ఇదంతా చెప్పి బోరున ఏడ్చింది రాగిణి. నేను దానిని ఏమని ఓదార్చను. నేనే ఒకరి ఓదార్పు కోసం చూస్తున్నానాయె."

ఇక్కడ ఆపింది వెన్నెల. తరువాత జరిగిందిఎలా చెప్పాలా అన్నట్లు బెరుగ్గా చూసింది. వసుంధర అన్నది" నేను ముందే చెప్పాను, సెన్సారు కట్లు లేకుండా సిగ్గు పడకుండా విషయమొత్తం చెప్పమని. నీ సమస్యకు పరిష్కార మార్గం ఆలోచించాలంటే విషయం అంతా తెలియాలి".

ఆపై తిరిగి చెప్పసాగింది వెన్నెల ఈ టీనేజ్ వయస్సుంది చూశారా. ఈ వయస్సులో అడుగులు ఆచితూచి వెయ్యకపోతే చాలా ఘోరమైన పొరబాట్లు చేస్తామండి. ఒకరోజు లంచ్ అవర్లో శేషానందం నాకో ఉత్తరమిచ్చాడు. కావేరి లాడ్జ్ వాడి ఫ్రెండ్‌దేనట. ఏమీ భయపడ నవసరం లేదట. ఆరోజు కాలేజీడే కాబట్టి బహుమతి ప్రధానోత్సవం అయ్యాక సాంస్కృతిక కార్యక్రమాలు తొమ్మిది గంటలకు మొదలయి పూర్తయ్యేసరికి రాత్రి ఒంటి గంటవుతుందట. నన్ను రాగిణితో కలసి కావేరి లాడ్జ్‌కి రాత్రి తొమ్మిదింటికి పదో నెంబర్ రూమ్‌కి రమ్మని రాసాడు. నేను రాగిణికి ఆ ఉత్తరం చూపించాను. తనకు అలానే ఇచ్చాడట.

మాది రెసిడెన్షియల్ కాలేజీ కనుక రాత్రి "కాలేజీడే" కార్యక్రమాలు పూర్తయినాక హాస్టల్‌లోని మా స్నేహితురాళ్ళ రూమ్‌లో పడుకుని ఉదయాన్నే లేచి మా వూరు వెళ్ళాల్సుంటుంది. మా ఫ్రెండ్స్‌కి సెకండ్‌షో సినిమా చూసొస్తామని చెప్పి వెళ్ళాము. సినిమా మధ్యలో లేచి ఆ లాడ్జి వెతుక్కుంటూ ఆరుకిలోమీటర్లు నడిచి చేరుకున్నాము. లాడ్జి బయటే శేషానందం, భుజంగరావులు వున్నారు. వారితో కలిసి మేమిద్దరం రూమ్‌లోకెళ్ళాము అరచేతుల మధ్య ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్వసాగింది వెన్నెల.

అప్పుడు ఓదార్చింది వసుంధర "ఓ.కె. తరువాత ఏం జరిగిందీ నేను చెప్పనా" అంటూ, వెన్నెల గడ్డం పట్టుకుని తలపైకి లేపి కన్నీరు తుడిచింది. "రాగిణికి పెళ్ళి నిశ్చయమైంది. కట్నం డబ్బులు పదివేలు తక్కువైనాయి. శేషానందాన్ని డబ్బు కోసం సతాయించింది. ఒక రోజు కాలేజీకి కొద్ది దూరంలో వున్న రైలు పట్టాల ప్రక్కనే వున్న ఒక ప్రదేశానికి రాగిణిని రమ్మన్నాడు. అక్కడ చివరిసారిగా కలిసి డబ్బిస్తానన్నాడు. ఆ పిచ్చి పిల్ల నమ్మి వెళ్ళి ఆ శేషానందం, భుజంగరావుల చేతుల్లో శవమైంది. నోట్లో కొంత పురుగుల మందు పోసి, ఆ డబ్బాను పక్కనే పడవేసారు. గవర్నమెంట్ డాక్టర్ జేబులోన కొంత డబ్బు పోసారు. మళ్ళీ పౌర సంఘాలు, మహిళా సంఘాలు ఎంత గోల చేసినా సాక్ష్యాధారాలు లేవు కనుక ఈ కేసు నుండి కూడా తప్పించుకున్నారు.

ఆ ప్రకారంగా చూస్తే తరువాత వంతు నీదే, అవునా? అన్నది వసుంధర.

భయంగా చూసింది వెన్నెల. తిరిగి

చెప్పసాగింది వసుంధర. "అయితే నువ్వా లోచించాల్సింది ఈ మార్గంలో కాదు. నువ్వు నీ ప్రాణం మీద తీపితో కాదు నా దగ్గరకు రావాల్సింది. రాగిణి లాంటి, కిరణ్మయి లాంటి మరెందరో అమాయకులు. అభాగినులు తమ మానం, ప్రాణం పోగొట్టుకోకుండా వుండటానికై నువ్వు ఒక నిర్ణయం తీసుకోవాల్సి వుంటుంది'

"చెప్పండి వసుంధర గారు. ఆ దుర్మార్గుల ఆట కట్టించడానికి నన్నేం చేయమంటారు" ఉద్వేగంగా అన్నది వెన్నెల. "చెప్పాల్సింది నేను కాదు. అన్నలు" "అన్నలా?" ఆశ్చర్యంగా అంది వెన్నెల.

"అవును. వచ్చే మంగళవారం మనం పలాస అడవుల్లోకి వెలుతున్నాం. అక్కడ "ఎర్రదండు"ను కలుస్తున్నాం. ఆ ఎర్ర దండులోని అన్నలే చెప్తారు మనమేం చేయాలో" అని చెప్పి. సరేనా అన్నట్లుగా చూసింది వసుంధర.

"అలాగే" స్థిరంగా పలికి అన్నది వెన్నెల "కానీ, మనకి ఆ అన్నలను ఎలా కలుసుకోవాలో చెప్పేదెవరు?" "మా యూనివర్సిటీలో ఒక విద్యార్థి నాయకుడు వున్నాడు. అతను నాకు తెలుసు. ఆ విద్యార్థి నాయకుడిని కలిసి నేను కనుక్కుంటాను. నువ్వు వచ్చే మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు నా రూమ్‌కి రా" అంటూ లేచి నిలబడింది వసుంధర. వెన్నెల కూడ తనతో పాటే లేచి నిలబడింది. ఇద్దరూ కలిసి పబ్లిక్ గార్డెన్ ద్వారం కేసి నడవసాగారు.

★ ★ ★

అరికాలు జివ్వుమని లాగడంతో ప్రస్తుతం లోకొచ్చింది వసుంధర. ఎడమకాలు పైకి లేపి అరికాలులో లోతుగా దిగిన తుమ్మ ముల్లును పట్టి బలంగా లాగి వేసింది. చిక్కటి ఎర్రటి రక్తం రెండు చుక్కలు బయటికొచ్చింది.

చూపుడు వేలుతో తుడిచివేసింది. కొద్దిగా కుంటుతూ నడవ సాగింది. "బాధగా వుందాండీ" అడిగింది వెన్నెల. "హు" నిట్టూర్చింది వసుంధర. "ఫరవాలేదు. ఇదొక బాధా? గొంతు బిగించి, ఊపిరాడకుండా చేసి, గిల గిలా తన్నుకు చచ్చేలా చేసినపుడు కిరణ్మయి, రాగిణిలు ఎంత బాధననుభవించి వుంటారంటావు?!"

బేలగా చూసింది వెన్నెల. "అదిగో ఆ బేల చూపులే వద్దు. అమాయకమైన అమ్మాయిలను వశం చేసుకుని, వారి జీవితాలను ఛిద్రం చేస్తున్న ఆ దుర్మార్గుల చీకటి జీవితంలోకి నువ్వు ఎరుపెక్కిన వెన్నెలవై ప్రవేశించాలి". వెన్నెల భుజం తడుతూ చెప్పింది వసుంధర.

మొగిలిపురంలోకి ప్రవేశిస్తుండగా ఆజానుబాహుడైన ఓ నడివయస్కుడు వీరికి ఎదురొచ్చి 'హలో కామ్రేడ్'' అంటూ వసుంధరకు షేక్‌హాండిచ్చాడు. "హలో రాజన్న బావున్నారా!" కుశలమడిగింది వసుంధర. వారితో పాటే నడుస్తూ "ఆ! ఈ అమ్మాయేనా, వెన్నెల" అడిగాడు రాజన్న. అవునన్నట్లుగా తలూపింది వెన్నెల.

వసుంధర తన విషయాన్ని అన్నలకు ముందే చెప్పినట్లు అర్థమైంది వెన్నెలకు. వారు ఊళ్ళో ఎక్కడా ఆగకుండా వడి వడిగా నడవసాగారు. దార్లో కొందరు గ్రామస్థులు 'హలో! వసుంధర కామ్రేడ్'' అంటూ వసుంధరను పలకరించడాన్ని వెన్నెల అబ్బురంగా చూసింది.

చాలా చిన్న వూరది. గిరిజన గూడెం. రెండు వందల కంటే ఎక్కువ ఇళ్ళు లేవు. ఇళ్ళు అంటే గుడిసెలే. వూరు దాటారు పలాస అడువులలోనికి ప్రవేశించారు. వెన్నెలకు కాళ్ళు విపరీతంగా లాగేస్తున్నాయి. అయినా తీసుకున్న స్థిర నిర్ణయ బలం చేత వారిద్దరితో పాటే వేగంగా నడవడానికి ప్రయత్నించసాగింది.

పది కిలోమీటర్లు నడిచాక ఒక దట్టమయిన ప్రదేశానికి చేరుకున్నారు. చుట్టూ మద్ది చెట్లు. ఎక్కువగా తీగలు సాగిన పేరు తెలియని గుబురుగా వున్న చెట్లకేసి చూసింది వెన్నెల.

"ఇటురామ్మా వెన్నెలా'' అంటూ రాజన్న వెన్నెలకు దారి చూపించాడు. అక్కడ ఎనిమిది మందితో కూడిన దళం కూర్చుని వున్నది. మరో ఇద్దరు తుపాకులు పట్టుకుని దూరంగా నిల్చుని పహారా కాస్తున్నారు. ఆ ఎనిమిది మందిలో ఇద్దరు వంటపనిలో వున్నారు.

రాజన్న అక్కడున్న బాగ్‌లో నుండి కంబళి తీసి క్రింద పరిచి వెన్నెలను, వసుంధరను కూర్చోమన్నట్లుగా చేయి చూపించాడు. అక్కడున్న రెండు పెద్ద వాటర్ బాగులు తీసికెళ్ళి పదినిముషాల్లో వాటిలో నీళ్ళు నింపుకొచ్చాడు. వంట పని పూర్తి చేసిన ఇద్దరు అందరికీ వడ్డించసాగారు. విస్తరాకుల్లో అన్నం. ఏవో దుంపకూరలు రెండు. బాగా ఆకలి మీద వుందేమో గబ గబా తింటున్న వెన్నెలకు పొల మారింది. "ఆ ఆ! జాగ్రత్త చెల్లెమ్మా, నెమ్మదిగా తిను"అంటూ మంచి నీళ్ళ గ్లాసందించాడు వెన్నెలకు కుడివైపున కూర్చున్న యువకుడు.

అందరూ తినడం పూర్తయాక వసుంధర వెన్నెలకు ఆ యువకుడిని పరిచయం చేసింది. "వెన్నెలా! ఈ కామ్రేడ్ పేరు చంద్రన్న. ఇతనే ఈ దళ కమాండర్", చేతులు జోడించి నమస్కరించింది వెన్నెల.

"చెల్లెమ్మా! వచ్చే పున్నమి రోజు రాత్రి తొమ్మిది గంటలకు వసుంధర కామ్రేడ్ వెంట ఆ కామ్రేడ్ తీసుకెళ్ళే ప్రదేశానికి రా. అక్కడ నీ కళ్ళెదుటే శేషానందం, భుజంగరావులను యాటను నరికినట్లుగా నరికేస్తాం" మృదువుగా అన్నా చంద్రన్న కంఠంలో స్థిరత్వం ధ్వనించింది. ఒక రకమైన భావానికి లోనయ్యింది వెన్నెల. అది ఆనందమే కావొచ్చు.

"ఒ.కే. వసుంధర కామ్రేడ్! ఆ దుష్టులిద్దరినీ మేం కిడ్నాప్ చేసి తీసికెళ్ళే ప్రదేశాన్ని నీకు తరువాత తెలియజేస్తాం. అప్పటి వరకూ చెల్లెమ్మ జాగ్రత్త" వసుంధరకేసి చూస్తూ అన్నాడు చంద్రన్న.

అర్థమయిపోయింది వెన్నెల "ఎవరు వీళ్ళు? ఈ అడవుల్లో వుంటూ ప్రాణాలు తృణప్రాయంగా దీనులకోసం, హీనుల కోసం, పీడిత, తాడిత ప్రజానీకం హక్కుల కోసం నిరంతర యుద్ధం చేస్తున్న ఈ అన్నలను మించిన దేవుళ్ళు వేరెక్కడుంటారు. వీరి పోరాటానికి తాను చేయగలిగిన సహాయమేదైనా వుందా"? ప్రశ్నించుకుంది వెన్నెల.

తన ప్రశ్నకు సమాధానమూ అన్నట్లుగా చంద్రన్న మాట్లాడసాగాడు. "చెల్లీ! ప్రస్తుతం మా ఉద్యమానికి విద్యార్థుల తోడ్పాటు ఎంతైనా

అవసరం. ఆ విషయాన్ని గూర్చి వసుంధర కామ్రేడ్ మీ స్నేహితులతో చర్చించడానికి సహకరించు" "అలాగే అన్నా" అంటూ తలూపింది వెన్నెల.

"ఒ.కే. వసుంధరా కామ్రేడ్! మేం మళ్ళీ కలుస్తాం. రాజన్నా! వీరిద్దరినీ మొగిలిపురం వరకు దించిరా" అని చెప్పిన చంద్రన్న తన దళ సభ్యులతో కలిసి వడి వడిగా నడుస్తూ పోతున్నాడు. రాజన్న వసుంధర, వెన్నెల వెనుదిరిగి మొగిలిపురం వైపుగా నడవసాగారు.

మొగిలిపురం వైపు నడుస్తున్న వీరికి, వెడుతూ చంద్రన్న దళ సభ్యుడొకరు పాడుతున్న పాట అలలు అలలుగా విన్పించసాగింది. "నారే నన్నారే న్నారే నన్నారే నన్నారే నారే నారే నన్నారే.

శేషానందం, భుజంగరావులను కాలేజీ నుండి కిడ్నాపు చేసి, ఒక రహస్య ప్రదేశంలో నిర్బంధించి రాత్రి తొమ్మిది గంటలకు రైల్వే ట్రాక్‌కు కొద్ది దూరంలో వున్న అడవుల్లోకి తీసుకొచ్చింది. అప్పటికే అక్కడ వసుంధర, వెన్నెల వున్నారు.

రాజన్న, శేషానందం, భుజంగరావుల చేతులు వెనక్కి విరిచి అడవి తీగెతో కట్టేశాడు. చంద్రన్న తుపాకి మడమతో ఇద్దరి డొక్కలో పొడిచాడు. బాధతో కెవ్వున అరిచారిద్దరు. "ఒరేయ్! లోకానికి తెలిసింది. కిరణ్మయి, రాగిణిల గురించే బయటికి రానివి ఇంకా ఏమేం వెధవ పనులు మీరు చేసారో చెప్పండి" గర్జించాడు చంద్రన్న.

ఇద్దరూ నోరు మెదపలేదు. తుపాకి మడమతో ఇద్దరి మొహాల మీద లాగిపెట్టి కొట్టాడు చంద్రన్న. పళ్ళు కదిలి రక్తం బయటికొచ్చింది. మో చిప్పలు పగిలేలా బూటు కాలితో తన్నాడు. ఓర్చుకోలేక భుజంగరావు చెప్ప సాగాడు "కొట్టకండి చెప్తాను. మరో ఇద్దరు అమ్మాయిలను మత్తు మందిచ్చి బ్లూఫిల్మ్ తీసాము"

అంతే, చంద్రన్న తుపాకి దళ సభ్యుడి కందించి, దళ సభ్యుడి చేతిలోని గండ్ర గొడ్డలి అందుకొని ఒకే దెబ్బ భుజంగరావు తలమీద వేసాడు. పుచ్చకాయలా రెండుగా చీలింది భుజంగరావు తల. మెదడు ఎగిరి దూరాన పడింది. దబ్బున కింద పడ్డాడు.

రాజన్న చేతిలోని వేట కొడవలి శేషానందం కడుపులోని పేగులను బయటికి

# నీ చీర

- ఇస్మాయిల్

నీ చీర నిండా
దట్టంగా అల్లుకున్న లతలు
నా బుర్రలోకి పాకి
జేబుగా పెరిగిపోయాయి.
ఈ పొద నాకు
ఊపి రాడనివ్వదు.
నా ఆకాశానికి మూతపెట్టింది
నా ఆలోచనలను ఎగరనివ్వదు.

నాపై జాలికొద్దీ
నువు చీర విప్పేసినా,
నా బుర్రని నేను
విప్పలేను కద !

లాగింది. భుజంగరావు పక్కనే కుప్ప కూలిపోయాడు శేషానందం.

వెన్నెల కసిగా ఆ దృశ్యాన్ని చూసింది. వసుంధర వెన్నెల భుజం తట్టింది. "మళ్ళీ కలుద్దాం చెల్లెమ్మా" అంటూ వడి వడిగా తన దళ సభ్యులతో అడుగులు వేస్తూ వెళుతున్న చంద్రన్న కేసి చూస్తూ రెండు చేతులు జోడించి నమస్కరించింది వెన్నెల.

"పద, వెళదాం" అంటూ వెనుదిరిగి నడవసాగింది, వసుంధర. దగ్గరలో వున్న గిరిజన గూడెం లోంచి వినబడుతున్న పాటకు గొంతు కలుపుతూ వసుంధరను అనుసరించింది వెన్నెల.

అన్నలు అన్నాలెన్నియలో, మరి ఎన్నెల
కొనాలెన్నీయలో
ఎన్నెలకొనాలెన్నియలో, మరి ఎలుగు
రవ్వాలెన్నీయలో
అరె ఎర్రజెండెర్ర జెండెన్నియలో,
ఎర్రెర్రనిది జెండెన్నియలో ..

★ ★ ★

"టక్, టక్" మంటూ తలుపు మీద ఎవరో వేళ్ళతో కొడుతున్న శబ్దం వస్తుండటంతో కుర్చీలో నుండి లేచి వెళ్ళి తలుపు తీసింది వసుంధర. ఎదురుగా వెన్నెల. "రా! వెన్నెలా, కూర్చో" అంటూ దారిచ్చి తలుపు వేసి బోల్టు పెట్టింది.

కొంత సంభాషణ జరిగాక చెప్పింది వెన్నెల "అన్నల ఉద్యమానికి సహకరించడానికి నా స్నేహితురాళ్ళు ఇద్దరు అంగీకరించారు. అయితే మీరు నాకు ఈ సారి మా యూనివర్సిటీలోని ఆ విద్యార్థి నాయకుడిని పరిచయం చెయ్యాలి". "నీకింతకు ముందే పరిచయమయ్యిందిగా?" అన్నది వసుంధర "ఎపుడు" అర్థం కాక అడిగింది వెన్నెల.

"వెన్నెలా! ఉద్యమ శ్రేయస్సు దృష్ట్యా మీలాగా కొత్తగా ఉద్యమంలో చేరే వాళ్ళకి కొన్ని విషయాలు వెంటనే చెప్పబడవు. సరే ఇపుడు నువ్వు పూర్తిగా ఉద్యమంలో విలీనమవుతున్నావు కాబట్టి చెపుతున్నాను. నేను నీకా రోజు చెప్పినట్లు పరిచయం చేసుకోవాల్సింది విద్యార్థి నాయకుడిని కాదు" "మరి!" ఆశ్చర్యంగా అంది వెన్నెల.

"విద్యార్థి నాయకురాలిని" చెప్పింది వసుంధర "నీకు ఇంతకు ముందే పరిచయం జరిగింది కదా" అన్నది. "అంటే!" విభ్రమంగా వసుంధర కేసి చూసింది వెన్నెల.

విచ్చిన మరు మల్లెలాంటి చిరునవ్వు నవ్వింది వసుంధర.

(ఇటీవల వరంగల్ జిల్లాలోని ఒక ప్రాంతంలో జరిగిన సంఘటనకు స్పందించి)